# తగూం నెంబర్ వన్

ఆదిమధ్యం రమణమ్మ



కాలేజీనుంచి వచ్చి కాలిజోళ్ళు విప్పింది విజయ. చిరునవ్వుతో స్వాగతం పలికింది అమెకు అత్తగారు. విజయకి తెల్సు. డాక్టర్ ఆపరేషన్ చేసేముందు రోగికిచ్చే మత్తుమందు లాంటిది ఆవిడ చిరునవ్వు అని. విజయకేదో పని పురమాయిస్తుందన్న మాట ఆవిడ! అత్తగారి చిరునవ్వుకి అర్థాలే వేరులే.

ఉస్సురని హాల్లో కుర్చీలోనే కూలబడింది విజయ. ఆవిడ రెండడుగులు ముందుకు వచ్చింది. "సత్యన్నారాయణ కోవెల్లో గీతోపన్యాసాలుట. వెళ్ళొస్తాను అమ్మాయీ. అన్నం వండేశాను. కూరలేమీ వీధిలోకి రాలేదు. అబ్బాయి వచ్చేసరికి ఆలస్యం అవుతుంది. ఆ గోకరకాయ వేపుడూ, వంకాయ పెరుగుపచ్చడి చెయ్యమన్నాడు ప్రొద్దుట అబ్బాయి. బజారు కెళ్ళి కూరలు తెచ్చుకొని మీకేది కావాలో అది చేసుకోండి" అని మరో రెండడుగులు ముందుకు వేసి వెనకకు తిరిగి ఫ్లాస్కులో కాఫీ పోశాను త్రాగండి అని మరి చెప్పాల్సిందేం లేనట్లు చకచకా గుమ్మం దాటేసిందావిడ.

ఆవేళ తప్పక ఏదిబ్బరొట్టో చేస్తుంది అత్తగారు అని గంపెడాశతో పుట్టెడు ఆకలితో యింటికి వచ్చింది విజయ. ఆవిడ ఏమి చెయ్యలేదు సరికదా, మరిన్ని పనులు పురమాయించి మరీ వెళ్ళింది.

పాటి ఆశది. అందునా పెద్దవి తన పరిస్థితి కాస్త ఆలోచించవద్దా? వెళ్ళొచ్చినప్పుడు ఎలా వుంటుందో ఆవిడకి తెలియదూ? ఏమీ సహించదనీ, నీరసం ముంచుకొస్తుందనీ, హోటల్లో సామాను రుచించదనీ, యింట్లో ఏవుప్పిండో, ఏ మినపరొట్టె మీదకో మనసు పోతుందనీ. ఏ ఫలహారమూ లేకుండా వుట్టి కాఫీ వుంచిందట!

పూర్వమే నయం కోడలు నెలతప్పిందంటే అటునుంచీ ఇటునుంచీ సూడిదలూ రకరకాల ఫలహారాలూ. యిది పుట్టు కోడలు. ఆఖర్కి యిరుగు పొరుగులు కూడా ఏవో తమకి తోచినవి చేసి అందించేవారు. చదువుకొని ఉద్యోగం వెలగబెడుతున్న అమ్మాయికెందుకని విరమించుకుంటున్నారిప్పుడు. ఛా లేనివేవో పొందాలనుకుని, వున్నవి పోగొట్టుకోవడం జరుగుతుంది. నేటి యువతులకి, దీర్ఘంగా నిట్టూర్చింది విజయ.

లేవక తప్పలేదు. లేచి ముఖం కడుక్కొని ఫ్లాస్కు తెరిచింది. అందులో రెండే కప్పుల కాఫీ వుంది. ఒకటి తనకి. ఒకటి భర్తకి. రెండు కప్పులూ గ్లాసులోకి ఒంపుకొంది. గడగడా త్రాగి, యింటికి తాళంపెట్టి ప్రక్కవారికిచ్చి, చేతి సంచితో రోడ్డు ఎక్కింది విజయ.

బజారుకొచ్చి, కావల్సిన కూరలు కొందో లేదో మేఘాలు గుసగుసలాడుకుని ఏమకల్లా ఘీంకరించాయి. చూస్తూండగానే కుంభ వృష్టి కురవడం మొదలుపెట్టింది. విజయ పూర్తిగా తడిసింది రిక్షా చేసుకొని యింటికి రావటంలో ఆలస్యమే అయింది.

ఇంటికి వచ్చేసరికి హాల్లో విశ్వం. ఆఫీసు బట్టలైనా మార్చకుండా, ఓ ఈజీ ఛైర్‌లో వాలి ఎదురుగా వున్న స్టూల్ మీద కాళ్ళు బిగదన్ని పడుకొని వున్నాడు. విజయకి అర్థం అయింది. ఇంట్లోకి వెళ్ళి బట్టలు మార్చుకొని, శ్రీవారి దగ్గరికి వచ్చింది. "ఎంతసేపయింది ఆఫీసు నుంచి వచ్చి? ఇంకా బట్టలు మార్చుకున్నారు కాదు. వొంట్లో బాగోలేదా? కాఫీ త్రాగారా?" ఆ మాట అనంగానే చటుక్కున గుర్తువచ్చింది. కాఫీ అంతా తనే త్రాగేసినట్లు.

"ఎవరిస్తారు కాఫీ!" కోపం నిండుగానే వుంది విశ్వం గొంతులో.

"చాలా నీరసంగా వుంది అంతా నేనే త్రాగేశాను. మీరొచ్చేసరికి తిరిగి చెయ్యొచ్చని. అత్తయ్య కూరలు తీసుకురమ్మన్నారు బజారు కెళ్ళి. వర్షం మూలంగా ఆలస్యం అయింది. పోనీ కొంచెం చేసుకొని త్రాగలేకపోయారా?"

చటుక్కున కోపం వచ్చింది విశ్వానికి. "నయం వంటకూడా వండుకొమ్మంటావు. ఎంత చదివినా, ఎంత డబ్బు గడిస్తున్నా! ఆడది ఆడదే! ఆ విషయం మర్చిపోకు."

ఆ మాటకి విజయకి మండుకొచ్చింది.

"అవును ఆడది ఆడదిలా వుంటేనే బాగుంటుంది.'

"అంటే...? నీ వుద్దేశం? చెల్లి పెళ్ళికి చేసిన అప్పు తీర్చొచ్చని. నిన్ను ఉద్యోగం చెయ్యమన్నాను. అదేగా నీ దెప్పు! అసలు ఎందరో ఆడవాళ్ళు తమని భర్త వుద్యోగం చెయ్యనిస్తే బాగుండునని బాధపడతారు.

ఎంతో విశాలహృదయంతో నిన్నిలా ఉద్యోగం చెయ్యనిస్తున్నాను. అదే బాధగా వుందా నీకు?"

"అవును బాధగానే వుంది మీ విశాల హృదయంలో దూదిపింజలా తేలిపోతున్నాను."

"నోరు ముయ్యి లెక్చర్ దంచకు, కాలేజీలో లాగ. అకలేస్తోంది ఆ కూరేదో పొయ్యెక్కించు విసురుగా వెళ్లిపోయాడు లేచి విశ్వం."

అంతకంటే విసురుగా వంటింట్లోకి వెళ్లిపోయింది విజయ. కూర తరిగి కుంపటిమీదకెక్కించింది. మనసు పనిలో లేదు. ఆడది. చదువుకుంది. ఉద్యోగం చేస్తోంది. ఎంతసేపూ ఇదే ధ్యాస. అత్తగారికి. భర్తకి. అంతేకాని తాను ఒక మనిషి, అందునా నెలతప్పిన మనిషి మన్నితమైన స్త్రీ, ఈ విషయాలు వారి దృష్టికి రావటంలేదు.

వంట అయిందనిపించి భర్తని భోజనానికి పిలిచింది. మౌనంగానే భోజనాలు ముగిశాయి. విశ్వం గదిలోకి వెళ్లిపోయాడు. మిగతా పనులు ముగించుకుని విజయ తమ గదిలోకి వచ్చింది.

కిటికీ వారగా మడతమంచం వాల్చుకుని పడుకుని పుస్తకం చదువుతున్నాడు విశ్వం. విజయ కిటికీ దగ్గరకు వచ్చి నించుంది. మంచులా కరిగిపోయిందామె మనసు.

బైట పసిడి ఛాయల పండు వెన్నెల నిండుగా పరుచుకుంది. చల్లగాలికి సన్నజాజుల, మొగం ధాల్ని మోసుకొస్తుంటే. ఆ సాయంకాలం సన్నజాజులు తల్లో తురుముకోని విషయం గుర్తొచ్చి నిట్టూర్చింది విజయ. మెల్లగా భర్తను సమీపించింది. చల్లగా పలకరించింది.

"ఇదుగో ఇటు చూడండి. బైట వెన్నెల—"

..............

"మిమ్మల్నే! కడుపు చల్లబడినా మనసు చల్లబడలేదా?"

..............

భర్తమంచి జవాబు రాలేదు. విజంగా చిరాకేసింది విజయకి. కడుపుతోన్న మనిషి తనాయె. తన భర్తేమో ఉత్తమపిల్లే. ఉత్తమవిషికే అంత కోపమేమిటి?

"ఇదిగో చూడండి తప్పేదైనా చేస్తే ఒప్పుకుని తప్పక తలవంచుతాను. మీరు అనవసరంగా కోపగిస్తే బతిమాలలేను, బకౌంట్"

చురుక్కుమని తగిలింది విశ్వానికి ఈమాట.

"అయితే తప్పే మీ చెయలేదనుకుంటున్నావా?"

"ఏం తప్పు చేశాను?"

"ఒక్కరోజు అమ్మ కూరచెయ్యమంటే, బజారు కెళ్ళమంటే, నాకు కాఫీ లేకుండా చేశావు. పైగా మీరు చేసుకోలేకపోయారా అన్నావ్. నీ వుద్దేశం ఏవిటి? నువ్వు డబ్బు సంపాదిస్తున్నావని మేం నీ కింద నౌకర్లుగా పడివుండమనా?

"అదే నేనడిగితే?"

"నీకా హక్కు లేదు. నువ్వు ఆడదానివి. నేను నీ మెళ్ళో పుస్తె కట్టాను. నువ్వు నా మెళ్ళో కాదు."

"పోనీ ఆడదానిలాగే వుంటాను. నాకా ఉద్యోగం వద్దు. ఆ బజారుపన్లు వద్దు. హాయిగా వండి, వార్చి, మీరొచ్చేసరికి చక్కగా తయారై



అలంపుర దేవాలయ శిల్పాలు చిత్రం: వై. బాలయ్య

మీ కోపాన్ని, మీ తాపాన్ని గంటలతరబడి శ్రమపడి తీరుస్తాను, సరేనా? యూ వుడ్ లైకిట్."

"నాకు తెల్సు నీకింత పొగరెందుకో, చదువుకున్నాననీ, డబ్బు సంపాదిస్తున్నాననీ. వ్వాట నాట్."

"ఆ రెండూ వదిలేస్తానంటే మీరెందుకొప్పుకోరూ?

"నీతో వాదించలేను."

"వద్దు. కాని ఒక్కటి చెబుతున్నా వినండి. ను ఇన్ని రకాల అడపన్లు మోయనూ చెయ్యలేను, నాకా శక్తి లేదు. నన్ను ఆడదానిగానో, కాకుంటే మగాడిగానో ఏదో ఒక రకంగా బతికే ఏర్పాటు చెయ్యండి"

"అంటే?"

"అంటేనా? నన్నూ ఒక మనిషిలా చూడమని.

కాలేజీనుండి వచ్చాను గదా మామూలు మనిషిని కాదు. గంపెడాశలు. అత్తగారి ఆజ్ఞప్రకారం కూరలు తెచ్చాను ఈలోగా మీరు కోపంతో చిరచిరలాడి కూర్చుంటే ప్రతిమాలగలనా? అర్థం వుందా మీ కోపానికి? ఎంతసేపూ మీదృష్టితో ఆలోచిస్తున్నారు కాని నా సంగతి ఆలోచిస్తున్నారా?"

"ఏమైనాగాని అవతారాలా మీరనుకున్నవన్నీ తీర్చలేను తేడాలు వస్తాయి సహించాలి"

"నా పద్ధతి ప్రకారం నడవలేకపోతే నా ఇంట్లో వుండక్కరలేదు"

"అట్లా" క్షణం విస్తుపోయింది విజయ. తమాయించుకొని అంది. "ఆలోచించే అన్నారా? ఆలోచించి మరీ చెప్పండి"

"అక్కర్లేదు నువ్వే ఆలోచించుకో"

"మీకు ఆలోచన అక్కర్లేనప్పుడు నాకూ అక్కర్లేదు" విసురుగా అక్కడనుంచి వెనక్కి తిరిగింది విజయ.

ఇట్లు పెట్టో కూరడం ఒక్కాను పిలవడం. ఊర్లోనే చెంగ్రాలావుపేటలో వున్న పుట్టిల్లు చేరడానికి నిమిషాలమీద జరిగిపోయాయి. వెళ్ళిపోతుంటే వారిస్తాడేమో భర్త అని కించిత్తు ఆశపడింది. కాని నిశ్చలం కూర్చున్న జాగాలోంచి కదలలేదు ఈ మొగుళ్ళ హృదయాలు వజ్రాదపి కఠోరాణి.

• • •

పెట్టె బేడతో దిగుతున్న కూతుర్ని చూసి గాబరాపడింది కాంతమ్మగారు "అదేంటే రాత్రికి రాత్రి వచ్చావ్? పోట్లాడి వచ్చావా?" అన్నారు గుమ్మంలోనే.

"అవును" అని విసురుగా లోపలికి వెళ్ళిపోయింది విజయ" హాల్లో ఏదో రాసుకుంటున్న విజయ అన్నగారు విభ్రాంతుడయాడు. చెల్లి కొంచెం దూకుడు మీదుంది అనుకున్నాడు అన్న. వంటింట్లోంచి వచ్చిన అతని భార్య విస్తుపోయింది. అందర్నీ ఒకసారి విసుగ్గా చూచి మంచినీళ్ళు తానే తెచ్చుకుని తాగి తల్లి గదిలోకి వెళ్ళి తలుపులు మూసేస్తూ అంది. "నన్నిపుడేం విసిగించకండి తెల్లారాక రామాయణమంతా చెబుతాను" తలుపులు బిడేలు మన్నాయి.

తెల్లారాక తల్లికంతా చెప్పింది విజయ. తెల్లబోయింది కాంతమ్మగారు. "ఇదేం విడ్డూరం విజయా! వడ్లగింజలో బియ్యపు గింజ. దీనికింత పోట్లాట పెట్టుకుంటావా? నాదేశమ్మ అంటే బోలా? ఆడదానికి అంతబాగరు పనికొస్తుందా? తప్పు ఎవరిదైతే ఏమే కాపురం నిలబెట్టుకోవాలి గాని."

"నువ్వూ అదే అంటున్నావ్? అయితే నేనింకెవరికి చెప్పుకోను? డబ్బంతా అణా పైసలతో వారి చేతుల్లో పోస్తున్నాను. చెల్లెలి పెళ్ళికైన అప్పు తీరాలట. వీళ్లైనప్పుడల్లా వంటా. బజారు పనీ యిన్నీ చేస్తున్నా తృప్తి పొందభూతి లేదు సరికదా. కోపాలు తాపాలున్నూ. తలిని. నీకూ నా బాధ అర్థం కాలేదా" అని భోరున ఏడ్చింది విజయ. వెనకటి రోజుల్లో ఆడపిల్ల బ్రతుకు కట్నంపోసి కొనుక్కున్నాక మొగుడితో కాపురంచేసి వాడికి అర్థమైన చాకిరీచేసి పిల్లల్ని కనడంతో సరిపోయేది. ఆధునిక విద్యా పారంగతురాలయిన స్త్రీకి మొగుడితో కాపురం సిలబు. చాకిరీ ఉద్యోగం డబ్బు తెచ్చి చేతిలో పోసి దెప్పులూ దివాట్లూ. అనుమానాలు. ఇన్సల్టులు సహించడం. చదువుకున్న ఆడదాని స్థితి చదువుకోనిదాని స్థితికన్నా అధ్వాన్నంగా వుంది. ఆడదాని డబ్బు మీద అవసరం గడుపుకునే మగాళ్ళు ఆ అపమానాన్ని తప్పించుకుందుకు చిర్రుబుర్రు మంటూ వుంటారు. అది అంతే. ఆడదాని బ్రతుకుని అతి సుతారం. ఎటు లాగినా పరమ డేంజరు.

అన్నా వదినలు కూడా యిదంతా విన్నారు. ఏమీ చెప్పలేకపోయారు. "తొందరపడ్డావేమో విజయా" అన్నాడు మధు. అంతకు మించి అప్పట్లో ఏమన్నా విజయ బాధపడుతుందని వూరుకొన్నాడు. భార్యని వచ్చెయ్యమని సంజ్ఞచేసి బైటికి వచ్చేశాడు. అదెక్కడ విజయకి చేటో అవుతుందోనని భయం.

"వాళ్ళు వెళ్ళాక కాంతమ్మగారంది. "కాపురాలు మాట పట్టింపులతో తెగతెంపులు చేసుకుంటారా? ఇవ్వాళ నా ప్రాణం వుంది, ఇది హారీ అన్నాక నిన్ను వీళ్లు సరిగ్గా చూస్తారా?

"వాళ్ళూ వీళ్ళూ చూసేదేమిటి? డబ్బే చూస్తుంది పెళ్లికి ముందు మీ చేతుల్లో సంపాదించి పోయలేదూ? అదే కట్నంగా కూర్చి యిద్దారు పీడ వదిలింది. హాయిగా కాపురం చేసుకుందాం అనుకొంటే వాళ్ళకి నా డబ్బే కావల్సి వచ్చింది. పోనీ దక్కిస్తున్నానని గౌరవమా? యిక్కడ కనీసం అదియినా దక్కుతుందని వచ్చేశాను."

"మంచిపని చేశావని నేనెలాగనగలను తల్లీ! ఇపుడు ఎన్ని గొడవలు పడాలో. ఏమిటో" అని బైటకు వెళ్ళిపోయింది కూతురుతో ఇంక మాట్లాడ్డం ఇష్టంలేక. కూతురు కాపురం ఎలా కుదురుటాలా అని ఆలోచిస్తోంది దిగులుగా.

• •

ఇంట్లో అందరి ధోరణికీ విసిగిపోయింది విజయ. తనలో తప్పలేదు. ఏమయితే అదవనీ. ఈ నిజం అందరూ తెల్సుకోవాలి. గుర్తించాలి. అందరూ గుర్తించేంత బలంగా కాసుండాలి. ఏటీ విపరీతం కాకపోతే. కట్నాలు తగ్గుతాయేమో. చదువుకున్న పిల్లని మోసపడతారేమో అని చదివించడం. చదివాం కదా అని పుద్యోగం చెయ్యడం. డబ్బు అవసరాలకి వినియోగపడ్డం. ఇంకా తనవాళ్లు నయం. తన సొమ్ము కట్నానికి చేర్చారు. కొందరు కూతురి సంపాదన హాయిగా వాడుకుంటూ. [illegible] అనంతం అంతా మర్చిపోతున్నారు. స్త్రీ విత్తం అత మాతసుమేకాని అందితే అంతా జుర్రేవారు.

చదువుకున్న భార్యని భర్త గుర్తిస్తాడనీ. గౌరవిస్తాడనీ ఆశలుపోతే. గడుసుతనంగా డబ్బు స్వీకరించడం. చదువుకున్నది డబ్బు తెస్తున్నది. అని అనుక్షణం అంటది వుండానికి అవస్థపడ్డం భర్త. స్త్రీ ఏమి ఆశించింది? ఏం జరుగుతోంది? ఈ అవస్థకంటె మొద్దమ్మాయిలా వుండడమే హాయి తనని తానే ఓదార్చుకుంటూ రోజులు దొర్లిస్తోంది విజయ.

• • •


పొడుగు పెరగండి!
"WHEN NATURE FAILS"
ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా "హైటెక్స్" "Hytex" ఔషధం ఉపయోగిస్తే మీరు గ్యారంటీగా 2 నుంచి 6 అంగుళములవరకు పొడుగు పెరగగలరు. ఏ వయసులో వున్నా ఫరవా లేదు. స్త్రీ-పురుషులు పుచ్చుకోవచ్చు. ఒక ఫియల్ వెల (20 Tabs) రూ. 3-75. పోస్టేజి అదనం.

నెరసిన శిరోజాలను పోగొట్టుకోండి
మా నిరపాయకరమైన సువాసనగల "బాల్ కాలా తేల్" "BAL KALA TEL" తెల్లవెంట్రుకలు శాశ్వతంగా వ్రేళ్లతో సహా నల్లబడేలా చేస్తుంది. ఒక ఫియల్ వెల రూ. 3-75. పోస్టేజి అదనం. 3 ఫియల్స్ వెల రూ. 7-50.

ఉత్తరములు ఆంగ్లములో వ్రాయండి
N. B. Correspondence in English
M/s. UNITED COMMERCIAL Co
Beat No. 29
A.W.V. 2 House No. 3883
AMBALA CANTT (N. India)





అయ్యగారు సప్తరు పైకి ఎత్తుకొని పరుగున పోయి పరుగున రమ్మని. ఆయనకేం తెలుస్తది కష్టం ...

విశ్వాన్ని తల్లి ఎంతో మందలించింది. తొందర పడ్డావంది కుఱ్ఱపిల్ల అంది. నయాన్ని విషం తాగించాలంది. వేర్పుగా డబ్బు కూడ బెట్టుకోవాలిగాని. చదువుకున్న పెళ్ళాం దగ్గర బడాయిపోయి బ్రతుకులు పాడు చేసుకుంటారురా. నే లేకపోయానింతకీ, అని వాపోయింది.

ఎంత చెప్పినా కొడుకు కోడలిని తీసుకు రాలేదు. తానే బయలుదేరి వెళ్ళింది విజయ అత్త గారు శారదమ్మగారు.

చిరునవ్వులొలకబోస్తూ శాంతంగా నోరు విప్పింది "చిన్నదానివి విజయా, అమాయకు రాలివి. నీకు లౌక్యం తెలియదు. తెలిస్తే యిలా వచ్చేస్తావా? మగవాళ్ళకి కోపం ముక్కుమీద వుంటుంది. అదికాస్తా పోగానే మనల్ని ముద్దు చెయ్యరూ? అదిపోయేదాకా వోర్చుకోవాలి. గడుసుదానివైతే యిలా తగూలెట్టుకుని వచ్చే స్తావా? అయినా నే వచ్చే దాకా అయినా వున్నావా? పోనీలే మించిపోయిందేం లేదు. నే పిలుస్తున్నానురా. పెద్దదాన్ని ఎందుకు చెబు తున్నానో విను. దాంపత్యమన్నాక లక్ష గొడ వలు వస్తాయి."

అత్తగారి చిరునవ్వులూ శాంత వచనాలూ విజయని చల్లబర్చలేదు. ఆవిడతో వాదనకి సిద్ధం గానూలేదు. ఆవిడ గడుసుతనం విజయకి బాగా తెలుసు. ఆవిడ అపేక్ష తనమీదకాదు, తన డబ్బు మీద. యమ్మే పాసయినమ్మాయిని మెమ్మే చేసి కూర్చోపెడదామనుకున్నారు.

"అవును అత్తయ్యా, మీరన్నవన్నీ నిజం. కాని వారు వెళ్ళిపొమ్మన్నారు. వారు పిలవందే రాలేను," ఒక్కటే జవాబిచ్చి కాలేజీకి వెళ్ళి పోయింది విజయ.

"అమ్మో గడుసుతనం వంటబట్టిందే" అను కుంది శారదమ్మగారు. విజయ తల్లి, వియ్యాపు రాల్ని మంచి చేసుకుందుకు ఏమనుకోవద్దని ప్రాధేయపడి బ్రతిమాలుకుంది. కొద్దిరోజులు పోతే పిల్లమనసు మారుతుందనీ, దారికి వస్తుం దనీ వాపోయింది.

ఆ మాటలేవీ ఆవిడ తలకెక్కలేదు.

పెద్దలమాట వినే పిల్లలా యీకాలంలో, అను కుంటూ ఇంటికి చేరింది.

రోజులు దొర్లిపోతున్నాయి కానీ పరిస్థితుల్లో మార్పులేదు. తనకి కావల్సింది వాడుకొని మిగ తాది అన్నగారి చేతుల్లో పోస్తోంది విజయ. అది వాడకుండా జాగ్రత్తచేయమని అతను విజయకు తెలియకుండా తల్లికి యిచ్చేస్తున్నాడు. యిదెలా కుదురుబడుతుందో ఎవరికీ తెలియడం లేదు. చెడగా చెడగా కాపురాలు కావు.



చెట్లకు బోదె లేర్పడితే వాటిని సిమెంటుతో కప్పాలి అని జర్మన్ శాస్త్రవేత్త లంటున్నారు.

విజయకి నెలలు నిండాయి. శెలవు పెట్టింది. చక్కని పాప పుట్టింది లాంఛన ప్రకారం అత్త వారికి తెలియజేశారు. అత్తగారొచ్చి చూసి వెళ్ళింది. రావల్సినవారు మాత్రం రాలేదు. ఎలా వస్తాడు? సృష్టి ఆ బాధ్యతను స్త్రీకే ఒప్పగించాక తను నిమిత్తమాత్రం భవసవ్యసాచి...

పాపపుట్టాక విశ్వం మనసు ప్రఫుల్లమయింది కాని. విజయ? తనేరావాలి, తనకి గౌర వం యివ్వాలి, తను చెప్పినట్లు నడుచుకోవాలి తనువెడితే యివన్నీ చెడతాయి,

పాప పుట్టాకయినా విశ్వం వస్తాడనుకుంది విజయ. విలవిల్లాడిపోయింది విజయ మనసు మాతృత్వం పొందాక మాధుర్యంతో నిండిపో యింది మనసు. మొండితనం సడలిపోయింది కాని భర్త తనని కనీసం, తన పాపకి తల్లిగా అయినా గుర్తించందే, గౌరవించందే ఎలా వెళ్ళడం.

ఒకరోజు అన్నగారు విజయతో అన్నాడు: "విజయా ఎంతలేదన్నా నువ్వు స్త్రీవి ప్రకృతే కొన్ని అధిక భారాల్ని మోపింది. రేపు నీ పాప

భార్య:- అందమైన అమ్మాయి కనబడే సరికల్లా అలా చూస్తూ నుంచుండిపోతారేం? పెళ్ళయిన సంగతి గుర్తుండదు కాబోలు!

భర్త:- సరిగ్గా అప్పుడే. నాకు పెళ్ళయిన సంగతి గుర్తుకొచ్చేది. లేకపోతే నేనెక్కడుండే వాణ్ణో నాకే తెలీదు.

కవిత, వెలూరు



పెద్దవవుతే. అతను నాది అని తీసుకవెళ్ళిపో తాడు చట్టంకూడా అతనినే సమర్థిస్తుంది. అంతవరకు రాకుండా విభేదాల సవరించుకో వటం మంచిది. నాకేదో భ్రాంతిపై ఇలా చెబుతున్నా ననుకోకు. బాగా ఆలోచించు."

వాపురుమంది విజయ.

• • •

అఫీసునుంచి రాగానే తల్లినుంచి కార్డు అందుకున్నాడు విశ్వం. విజయదగ్గర్నుంచి: ఒకే ఒక వాక్యం "మీపాపను వచ్చి చూస్కోండి ప్లీజ్" తపిగా కార్డు చించెయ్యా లనుకున్నాడు. కాని అందులోని పావ ప్రసక్తి అలా చెయ్య నిచ్చింది కాదు.

ఆలోచనలు గాలిదుమారంలా లేచాయి.

ఏంచెయ్యాలి. ఏంచెయ్యాలి. ఆ విజయ జుట్టు చేతికి చిక్కినట్టే వెళ్ళాలి. పాపని తీసుకొని ఎత్తుకుని ముద్దాడి, పాపతో సహా యింటికి వచ్చే యాలి. తచ్చినట్టు విజయ వెనకాలే వస్తుంది. వద్దని వారించి అడ్డుపడిందో తోసేసైనా వచ్చే యాలి. అంతే. అంతే. ఓ నిశ్చయానికి వచ్చేశాడు విశ్వం.

అత్తవారింటికి ఓ ఆదివారం అయిష్టంగానే బయలుదేరాడు. హాల్లో ఎవరూలేరు. గదిలో విజయ ఒక్కర్తే వుంది. పాపకిపౌడరు రాస్తోంది తనని చూడగానే లేచి మంచుంది. చిరునవ్వుతో.

అగ్నిపర్వతమై పగలడానికి సిద్ధంగావున్న విశ్వం గుండె మంచుకొండైపోయింది. మన సులు మల్లెలై గుబాళించాయి. ఇద్దరిలో మధువులే ప్రవహించాయి.

ఎదురుగా వున్నది, బాజాగ్గా, వీరవంగా పెంకెగావున్నా విజయకాదు. నిండుగా పచ్చగా వసిపాపతో వున్నవిజయ: మధురమైన మాతృ మూర్తి: దర్శనం అయింది. కోవెలలో విల్చు న్నట్టుంది.

తన బంగారు పాపని అందుకున్నాడు. ముట్టుకుంటేనే మాసిపోతుందేమో అన్నట్లువుంది పాప. తనపాప: తను ఎందుకు వచ్చాడో ఏం చేస్తున్నాడో మర్చిపోయాడు. పాపని తనివి తీరా ముద్దాడి విజయకేసి చూదాడు. కోపం విలవటం లేదు. పాపం విజయమాత్రం ఏంతప్పుచేసింది: తనవికూడా అనేక బాధ్యతలు మోసింది. తన లోపాలను సర్దుకోమంది. ఛ: తనెంత పొరబ డాడు. విజయ స్త్రీ. తాను స్త్రీగానే వుంటానని పోట్లాడింది. కాదూ. సర్దుకోమంది. అర్థంచేసు కోమంది.. ఛా: వేడిలో పెతలు తెచ్చుకున్నారా. మరి యిప్పుడు మనస్సు ఎందుకు చల్లబడిపో తుంది: మధువులూరించే విజయమాతృత్వమేనా?

"వస్తావా విజయా పోదాం" అన్నాడు.

"పదండి" అంది సిగ్గుతో. ఆమె బుగ్గలో గులాబీలు పూశాయి: పెదవుల చిరునవ్వుల్లో వెన్నెలలు కురిశాయి. ఎలావున్నాదల్లా భర్త వెనకాలే వెళ్ళిపోడానికి తయారయింది. చలి మిడి, పసుపు, కుంకుమ, చీరె సారెకోసం ఆగ కుండా?

టీచర్ : "మార్క్స్" అంటే ఎవరు. లక్ష్మణరావ్ నువ్వు చెప్పు:

లక్ష్మణరావు : రాజకీయ సిద్ధాంతు అంద ర్లోకి ఎక్కువ మార్కులిచ్చినవాడు మార్క్స్:

సోమంచి సూర్యనారాయణ శర్మ. కాకినాడ: